## బీఆర్‌ఎస్‌లో చేరిక





**గులాబీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న పోచారం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి**

రుద్రూర్, నవంబర్ 19 : రుద్రూర్ మండలం రాయకూర్ క్యాంపు గ్రామంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వార్డు సభ్యుడు ఆదివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. 4వ వార్డు సభ్యుడు షేక్ జలీల్, అనిల్‌కుమార్‌కు పార్టీ మండల కార్యాలయంలో పోచారం సురేందర్‌రెడ్డి, పోచారం భాస్కర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కోఆప్షన్ మస్తాన్, సీనియర్ నాయకులు అక్కపల్లి నాగేందర్ తదితరులు ఉన్నారు.

### మంచి పనులు చేశా..

# మరోసారి ఆశీర్వదించండి



**మైలారంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**

**స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి**

నస్రుల్లాబాద్, నవంబర్ 19: బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు ఆలోచనపరులు.. ఎవరు మంచి చేస్తారో, ఎవరు చెడు చేస్తారో ఆలోచించగలరని, మంచి పనులు చేసిన తనను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని స్పీకర్, బీఆర్‌ఎస్ బాన్సువాడ అభ్యర్థి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. నస్రుల్లాబాద్ మండలంలోని నాచుపల్లి తండా, రాములగుట్టతండా, మిర్జాపూర్, మైలారం, బొప్పాస్‌పల్లి తండా, లింగంపల్లి తండా, నస్రుల్లాబాద్, బొమ్మన్‌దేవ్‌పల్లి గ్రామాల్లో ఆదివారం ఆయన ప్రచారం నిర్వహించారు. రాములగుట్ట జగదాంబ సేవాలాల్ మందిరంలో పూజలు చేశారు. అనంతరం ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ తాను మొదటి ఎమ్మెల్యే అయినప్పటి నుంచి బంజారాలు వ్యవసాయం చేసేందుకు అవసరమైన సహకారం అందించినట్లు గుర్తుచేశారు. మరోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లను ఏటా రూ.500 చొప్పున పెంచుతూ రూ.5016 అందిస్తామన్నారు. దివ్యాంగులకు రూ.6016కు పెంచుతామని, పింఛన్ రాని, తెల్లరేషన్ కార్డు ఉన్న మహిళలకు సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా నెలకు రూ.3వేలు అందజేస్తామని తెలిపారు. రాష్ట్రంలోనే 11వేల డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరైన ఏకైక నియోజకవర్గం బాన్సువాడనేనని పేర్కొన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలంటే.. దమ్మున్న, సమర్థుడైన, పరిపాలనాదక్షుడైన కేసీఆర్‌లాంటి వ్యక్తి సీఎంగా ఉండాలన్నారు. 2018 ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో టీఆర్‌ఎస్ తరఫున పోటీచేసిన తొమ్మిది మందిలో ఏనుగు రవీందర్ రెడ్డి ఒక్కరే ఓడిపోయాడన్నారు. సొంత నియోజకవర్గంలో రోడ్లు వేయలేదు, ఇండ్లు కట్టించలేదు, ఏ పనీ చేయలేదని, పనిచేసే మొహంలేక ఓడిపోయారని విమర్శించారు. మంచి పనులు చేయకపోవడంతోనే అక్కడి ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. ఎల్లారెడ్డిలో చెల్లని రూపాయి బాన్సువాడలో చెల్లుతుందా ప్రజలు ఆలోచించాలన్నారు. బాన్సువాడ ప్రజలు మోసం చేసే వాళ్లను బండకేసి కొడతారని, తాను అన్ని విధాలుగా ప్రజలకు మంచి చేశానని, ఏనాడూ మోసం చేయలేదని తెలిపారు. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని చూసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ నెల 30న జరిగే పోలింగ్‌లో కారు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ పాల్త్య విఠల్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెర్క శ్రీనివాస్, జడ్పీటీసీ జన్నూబాయి, సర్పంచులు గోపాల్, యశోద, పురం లక్ష్మి, హన్సీబాయి, మంజూల, విండో చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# పోచారానికి మద్దతుగా జోరుగా ప్రచారం

- గులాబీ దళానికి బ్రహ్మరథం పడుతున్న పల్లెలు
- బీఆర్‌ఎస్ జోరుకు ప్రతిపక్షాలు పరేషాన్
- ఎన్నికలప్పుడు మాత్రమే వచ్చేవారిని ఓడించాలని నాయకుల ప్రచారం

బాన్సువాడ రూరల్/బాన్సువాడ/కోటగిరి/రుద్రూర్/ మోస్రా (చందూర్), నవంబర్ 19 : బీఆర్‌ఎస్ పార్టీ బాన్సువాడ నియోజకవర్గ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి మద్దతుగా చేస్తున్న ప్రచారం జోరుగా సాగుతున్నది. బాన్సువాడ, బాన్సువాడ రూరల్, నస్రుల్లాబాద్, కోటగిరి, రుద్రూర్, వర్ని, చందూర్ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ప్రచారం నిర్వహించారు. బాన్సువాడ పట్టణంలో స్పీకర్ పోచారం కూతురు అరుణారెడ్డి, కోడలు సోనిరెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ డాక్టర్ అంజిరెడ్డి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి పోచారం శ్రీనివాసరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోచారం స్థానిక నాయకుడని, పేదల కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నాడని, బాన్సువాడ నియోజకవర్గాన్ని పదివేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని ప్రజలకు వివరించారు. ఎక్కడి నుంచో వచ్చిన కిరాయి నాయకుల మాటలు నమ్మవద్దని అన్నా రు. కార్యక్రమంలో బాన్సువాడ జడ్పీటీసీ పద్మాగోపాల్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింహులు, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పత్తి శ్రీకాంత్, రాచప్ప పటేల్, కౌన్సిలర్ రమాదేవి, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు అనితాకిరణ్‌కుమార్, కిష్టాపూర్ సర్పంచ్ పుల్లెని బాబు, గంగాధర్, బాన్సువాడ సాయిలు, శ్రీనుపటేల్, గంట్యాల బాలకృష్ణ, ప్రసాద్ తదితరులు ఉన్నారు. బాన్సువాడ మండలం జక్కల్‌దాని తండాలో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్ స్థానిక నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ, జడ్పీటీసీలు దొడ్ల నీరజ, పద్మ, బీఆర్‌ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, బోర్లం సొసైటీ అధ్యక్షుడు సంగ్రాం నాయక్, బుడ్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్, నాయకులు జెట్టి హన్మాండ్లు, నారాయణరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండ శ్రీశైలం, రతన్, సాయిలు, సుభాష్, సుధాకర్‌రెడ్డి, బాల్‌సింగ్, వెంకటరమణ, భూనేకర్ ప్రకాశ్, మల్లారెడ్డి, బాలయ్య, భాస్కర్‌రెడ్డి, సాయిలు యాదవ్, శ్రీనివాసరెడ్డి, దేవేందర్‌రెడ్డి, నాగభూషణం, జగ్రాం, బన్సీనాయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కోటగిరి ఉమ్మడి మండలంలోని పొతంగల్‌లో బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. బాన్సువాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన పోచారాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. రుద్రూర్ మండలం అంబంలో ఎంపీపీ సుజాతానాగేందర్ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు కోర్వభాగ్యాభూషన్, రోజాలక్ష్మణ్, గంగామణి ప్రసాద్, ఎంపీటీసీ లక్ష్మీగంగారాం, పార్టీ మహిళా అధ్యక్షురాలు భాగ్య, సీనియర్ నాయకులు రాములు, సాయిలు, నాగనాథ్ తదితరులు ఉన్నారు. మోస్రా, చందూర్ మండల కేంద్రాలతోపాటు గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. గోవూర్‌లో నిర్వహించిన ప్రచారంలో జడ్పీటీసీ గుత్ప విజయభాస్కర్‌రెడ్డి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రెడ్డి, పిట్ల రాములు, నరేందర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.



**పొతంగల్‌లో ప్రచారం చేస్తున్న రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్‌రెడ్డి**



**కోటగిరిలోని వినాయక్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు**



**కిష్టాపూర్‌లోని దళితవాడలో ప్రచారం నిర్వహిస్తున్న బాన్సువాడ ఏఎంసీ చైర్మన్, బీఆర్‌ఎస్ నాయకులు**



**జక్కల్‌దాని తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్**



**బాన్సువాడ పోచారానికి మద్దతుగా ప్రచారం చేస్తున్న స్పీకర్ పోచారం కోడలు సోనిరెడ్డి, కూతురు అరుణారెడ్డి**